
BALAGAM

నిజమే బా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 08 జూన్-2025



balagamtv100@gmail.com పేజీలు-4


## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత



హైదరాబాద్: జూబ్లీహిల్స్ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. గత కొన్ని రోలుగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన ఆది వారం ఉదయం 5.45 నిమిషా లకు తుదిశ్వాస విడిచారు.

## కొరియర్ సర్వీసులతో మోసాలు



హైదరాబాద్, జూన్ 7 : రాష్ట్రవ్యా ప్తంగా కొరియర్ సర్వీసుల పేరుతో సైబర్ మోసాలు పెరుగుతు న్నాయని, ప్రజలు వీటిపై జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖాగోయెల్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. బ్లూడార్ట్ వంటి ప్రముఖ కొరియర్ సంస్థల పేరుతో ఇటీవల మోసాలు పెరిగినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు.మనం కొరి యర్ చేయకపోయినా, మనకు ఎవరూ కొరియర్ పంపకపో యినా.. కొరియర్ వచ్చిందని ముగ్గులోకి దింపుతారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని సూచించారు. లి21లి ఫోన్ నంబర్చవంటి కోడ్లతో డయల్ చేయవద్దని కోరా రు.సైబర్ మోసాలకుగురైతే..1930కుకాల్చేయాలని సూచించారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

# 'రిగ్గింగ్' అన్న రాహుల్..

- తీవ్రంగా స్పందించిన ఎన్నికల సంఘం..!




హైదరాబాద్-జూన్ 07 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. 'ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం' అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో మిగతా 3లో..

# హైడ్రా వచ్చినా ఆగని కబ్జాలు..


### రంగారెడ్డి జిల్లాలో జోరుగా చెరువులు, కుంటల ఆక్రమణ



హైదరాబాద్-జూన్ 07 : రంగారెడ్డి జిల్లాలో యథేచ్ఛగా చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాల్వలు కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలొస్తున్నాయి. ఓవైపు జిల్లాలో చెరువులు, కుంటల ఆక్రమణ, కాల్వల కబ్జాలపై హైడ్రా దూకుడు పెంచినప్పటికీ అక్రమార్కుల ఆగడాలు మాత్రం ఆగటంలేదు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా ఔటర్‌రింగ్ రోడ్డుకు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల్లో చెరువులు, కుంటల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.చెరువుల పక్కనే ఉన్న పట్టా భూములు కలిగినవారు రాత్రికి రాత్రే బయటనుంచి మట్టిని తీసుకువచ్చి చెరువులను పూడ్చివేసి పట్టా భూముల్లో కలిపేసుకుంటున్నారు. మరికొన్నిచోట్ల చెరువు పక్కనే భూములు కొనుగోలు చేసిన రియల్ఎస్టేట్ వ్యాపారులు అధికారుల అండదండలతోనే యథేచ్ఛగా చెరువులు, కుంటలు మాయం చేస్తున్నారు. మరికొన్నిచోట్ల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ లోపల కూడా గుట్టుచప్పుడు కాకుండా ఎల్ఓసీలు తీసుకువచ్చి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. నగరశివారుల్లోని రంగారెడ్డి జిల్లా పరిధిలోని తుర్కయంజాల్ మాసబ్‌చెరువు, పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ పరిధిలోని కుంట్లూరు పెద్దచెరువు, పెద్దఅంబర్‌పేట్ ఈదుల చెరువు కబ్జాకు గురైనట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా హైడ్రా అధికారులు సందర్శించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలొస్తున్నాయి. అలాగే, ఔటర్‌లోపలి మున్సిపాలిటీలైన తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట్, ఆదిబట్ల, తుక్కుగూడ, శంషాబాద్ తదితర మున్సిపాలిటీల్లో చెరువులు, కుంటలు రాత్రికి రాత్రే మటుమాయమవుతున్నాయి. కాపాడాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలొస్తున్నాయి. మరికొన్నిచోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇరిగేషన్ అదికారుల సహాయసహకారాలతో పాత తేదీల్లో ఎన్ఓసీలు తీసుకుని ఎఫ్‌టీఎల్ లోపల కూడా మట్టిపోసి చెరువులను పూడ్చివేసి ఇండ్ల నిర్మాణానికి విక్రయిస్తున్నారు. దీంతో జిల్లాలోని విలువైన చెరువు, కుంటల భూములు అక్రమార్కులు వశపరుచుకుని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఈ వ్యవహారంపై గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి స్పందించటం లేదని ప్రజలు వాపోతున్నారు.

## బీజాపూర్ నేషనల్ పార్కులో మరో భారీ ఎన్‌కౌంటర్..

### ఐదుగురు మావోయిస్టులు మృతి



హైదరాబాద్-జూన్ 07 : ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాం టీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మిగతా 3లో..

# రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం..

### సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించాం: హరీశ్ రావు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళే శ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే.తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ మిగతా 3లో..

## సోనియాగాంధీకి అస్వస్థత..

### ఆస్పత్రికి తరలింపు



హైదరాబాద్-జూన్ 07 : కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను శిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ (IGMC)లో చేర్చారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో సోనియాకు చికిత్స అందిస్తుండగా.. ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.కాగా ఈ మధ్య కాలంలో రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు, ఆరోగ్య పరంగా కొంత అలసటకు లోనయ్యారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఆమె రొటీన్ మెడికల్ చెకప్ కోసం శిమ్లాలోని IGMCలో చేరినట్టు పేర్కొంటున్నారు. వైద్యులు సోనియాకు ఎంఆర్ఐ స్కానింగ్ సహా పలు రకాల పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం.ఈ విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు మీడియా ప్రధాన సలహాదారు నరేష్ చౌహాన్ మిగతా 3లో..

# రేపే రేవంత్ మంత్రివర్గ విస్తరణ

### కొత్తగా వీరికే ఛాన్స్, ఇద్దరు ఔట్..!?




హైదరాబాద్-జూన్ 07 : ఎట్టకేలకు తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కొంత కాలంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఢిల్లీలోనూ కసరత్తు జరిగింది. సామాజిక సమీకరణాల సమతుల్యత పేరుతా వాయిదా పడుతూ వచ్చింది. అయితే, ఇప్పుడు ఏఐసీసీ మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గంలోకి తీసుకునే వారి పేర్ల జాబితాకు ఢిల్లీ ఆమోద ముద్ర వేసింది. శాఖల్లోనూ మార్పులు ఖాయమయ్యాయి. రేపే విస్తరణ రేపు(ఆదివారం) తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు ముహూర్తం ఖరారైంది. ముగ్గురు లేదా నలుగురు వరకు చోటుండే అవకాశం ఉంది. తొలుత అయిదుగురు వరకు ఛాన్స్ ఉంటుందని .. ముగ్గురి పేర్లకు ఇప్పటి వరకు ఆమోదం లభించింది. ఆషాఢ మాసము ప్రారంభం అవుతుండటం తో విస్తరణ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్ కోరారు. దీనికి ఏఐసీసీ ఆమోదం తెలపటంతో ఆదివారం విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదే బాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమా చారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది.ఛాన్స్ దక్కేదెవరికి ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ వినిపిస్తోంది. మంత్రులు గా తొలిగించిన వారికి పార్టీలో బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురైన మంత్రితో పాటుగా.. మరో మంత్రి పేరు తెర మీదకు వస్తోంది. కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, తాజాగా ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్న విజయశాంతికి మంత్రి పదవి ఖాయమని మిగతా 3లో..

# రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా...

- రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆస్తుల విక్రయానికి ప్రభుత్వ నిర్ణయం
- ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను దశలవారీగా అమ్మకం
- అభివృద్ధి పనులకు నిధుల సేకరణే ప్రధాన ఉద్దేశం
- ఈ నెల 20 నాటికి విక్రయ నోటిఫికేషన్ జారీకి ఏర్పాట్లు



హైదరాబాద్-జూన్ 07 : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిధుల సమీకరణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను విక్రయించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆస్తులను దశల వారీగా అమ్మకానికి ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 20వ తేదీ నాటికి విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.ఈ విషయంపై గృహనిర్మాణ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొత్తం 11 ప్రాంతాలలో నిర్మాణం పూర్తయిన, పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు, హౌసింగ్ బోర్డు పరిధిలోని మరో 4 ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇతర ఖాళీ స్థలాలను కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆయన వివరించారు.ప్రభుత్వం చేపట్టనున్న ఈ విక్రయాల ద్వారా ఎలాంటి వివాదాలు లేని, స్పష్టమైన యాజమాన్య హక్కులు కలిగిన ఆస్తులను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని కమిషనర్ గౌతమ్ అభిప్రాయపడ్డారు.





# ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్-జూన్ 07 :** రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు..ఆటో రోడ్డు మీదకు వెళ్తేనే జేబులో నాలుగు రాళ్లు పడేది.. రాత్రింబవళ్లు తిరిగినా సంపాదన అంతంత మాత్రమే ఇదీ హైదరాబాద్ నగరంలోని ఆటో డ్రైవర్ల దుస్థితి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళ ఉచిత బస్సు పథకం అమల్లోకి తీసుకొచ్చింది. దీంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దారుణంగా మారింది. మరోవైపు మెట్రో రైలు ప్రయాణానికి నగరవాసులు అలవాటు పడ్డారు. ఈ క్రమంలో ఆటోలో ప్రయాణించేవారి సంఖ్య చాలా తగ్గిపోయింది.ఆటో డ్రైవర్ల పరిస్థితిని అర్థం చేసుకున్న రేవంత్ సర్కార్ వారికోసం అదిరిపోయే వార్త చెప్పింది. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తామని రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతిస్తామని తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చినట్లు వెల్లడించారు.ఆటో డ్రైవర్ల అభ్యర్థనల మేరకు వారి అభివృద్ధికై కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతి ఇస్తామన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతిస్తామన్నారు. దీంతోపాటు 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలుగా మార్చేందుకు సైతం అనుమతులు జారీ చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 65 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని అన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు భారీగా దరఖాస్తులు..

### ఎక్సైజ్ శాఖకు 36 కోట్ల ఆదాయం!



**హైదరాబాద్-జూన్ 07 :** జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లు, మిగిలిన జిల్లాల్లోని నాలుగు బార్లకు సంబంధించిన దరఖాస్తులకు విశేష ఆదరణ లభించింది. మొత్తం 28 బార్ల టెండర్ కోసం 3,668 దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 3,520 దరఖాస్తులు రాగా.. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలోని నాలుగు బార్లకు 148 దరఖాస్తులు వచ్చాయి. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ జల్‌పల్లి మున్సిపాలిటీలోని బార్‌కు 57 దరఖాస్తులు, మహబూబ్‌నగర్‌లోని బార్‌కు 49, నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని బార్‌కు 15 దరఖాస్తులు వచ్చాయి.ఈ మొత్తం దరఖాస్తుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.36.68 కోట్ల ఆదాయం వచ్చింది.జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు వచ్చిన దరఖాస్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డ్రా ద్వారా బార్ల యజమానులను ఎంపిక చేయనున్నారు. జిల్లాల్లోని బార్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు యజమానులను ఎంపిక చేయనున్నారు. ఈ నెల 13వ తేదీన డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్ ఎంపిక జరుగుతుందని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ తెలిపారు. డ్రా ఎక్కడెక్కడ అనే విషయాన్ని ఒకటి రెండు రోజుల్లో తెలియజేస్తామని పేర్కొన్నారు.

# మహిళా ఎస్ఐపై చేయి చేసుకున్న కాంగ్రెస్ నేత..



**ఖమ్మం:** ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు.ఖమ్మం: ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు.

# దుబాయ్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**బలగం టీవీ, సిరిసిల్ల:** ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక మరియు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు 6 జూన్ 2025 ను మైత్రీ ఫార్మ్స్, అజ్మాన్ లో ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ" తో కొనసాగింది. అమరవీరుల స్థూపానికి సభ్యులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష్యులు శ్రీ కిరణ్ కుమార్ పీచర గారు మాట్లాడుతూ మలి దశ ఉద్యమానికి సంగిభావంగా 2010 నుండి 2014 వరకు గల్ఫ్ గడ్డ మీద ఈ టీ సి ఏ చేసిన ఉద్యమ కార్యక్రమాలను , మిలియన్ మార్చ్ , సకల జనుల సమ్మె లాంటి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నామని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ సంఘాలు, ప్రవాసీ తెలంగాణ బిడ్డల పాత్ర తెలంగాణ ఉద్యమంలో అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గల్ఫ్ సంక్షేమానికి అడుగులు పడటం అభినందనీయమని , వారి చొరవతో పెద్దలు అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్రీయ గీతంగా ప్రభుత్వం ఆమోదించడం గొప్ప విషయమని అన్నారు. 14 సంవత్సరాలుగా గల్ఫ్ సమస్యలపై ఈ టీ సి ఏ పని చేసిన అనుభవాన్ని క్రోడీకరించి త్వరలోనే సిఎంరేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి వీడియో ప్రెసెంటేషన్ తో పాటు సమగ్ర నివేదికను అందచేస్తామని అన్నారు.

అధ్యక్షులు మామిడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం మన తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించుకోవడం అని , మన పిల్లలకు ఉద్యమ చరిత్ర, సాంస్కృతిక వైభవం గురించి తెలుస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమని, 2023 జూన్ - 2025 జూన్ రెండు సంవత్సరాల కాలంలో అద్భుతంగా పనిచేసిన కార్యవర్గ సభ్యులను పని తీరును అభినందించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




## ఈటీసిఏ నూతన కార్యవర్గం ఎన్నిక....

**ఈటీసీఏ జూన్ 2025-**జూన్ 2027 కాలానికి నూతన కార్యవర్గ సభ్యులను ఫౌండర్ కిరణ్ కుమార్ ప్రకటించారు. రాబోయే జూన్ 29 బోనాల పండుగ కార్యక్రమంలో పూర్తి కార్యవర్గ జాబితనువెల్లడిస్తామని అన్నారు.అధ్యక్ష్యులుగా జగదీష్‌రావు చీటీ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ అలిగేటి,ప్రధాన కార్యదర్శి రాణి కొట్ల,సంయుక్త కార్యదర్శి శేఖర్ గౌడ్ గుండవేని,కోశాధికారి తిరుమల్‌రావు బీరెల్లి లను ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగావినోద్ కుమార్ దుర్శేటి,అన్నపూర్ణ అత్కని,సంతోష్ కుమార్ స్తంబంకడీ,సామ శ్రీనివాస్ రెడ్డి,మమతా కస్తూరి,సారిక పీచర, రఘు ఎలిగేటి,రాము కందుకూరి,కార్తిక్ రెడ్డి అన్నాడి,రాముజల, రమణ స్వర్గం,రాజేశ్ పోలంపెల్లి,మధు కుమార్ పొడపల్లి,అజహార్ ఖాన్ ముహమ్మద్,మనోజ గోగుల లను ప్రకటించారు.గడిచిన రెండు సంవత్సరాల కాలంలో అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ రెడ్డి చేసిన పని తీరును వారి టీం సభ్యులు నిర్వర్తించిన బాధ్యతలను అభినందించారు , కొత్త కార్యవర్గం మరింత ఉత్సాహంతో పనిచేయాలని,ఈ నూతన కమిటీ 2025 జూన్ నుండి 2027 జూన్ వరకు సేవలందించనుందని,సంఘం అభివృద్ధి, సమాజ శ్రేయస్సు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఈ కమిటీ పని చేస్తుందని ఫౌండర్ కిరణ్ కుమార్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి పౌరుడికి అందాలి

- ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్



**బలగం టీవీ, వేములవాడ :** వేములవాడ భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ చింతలతాన గ్రామములో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ హాజరై 2025 జూన్ లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరవేయడం అలాగే సేవా సుపరిపాలన పేదల సంక్షేమం మరియు వికాసిత్ భారత్ దార్శనికతల కార్యకలాపాలను అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఇందులో భాగంగా పర్యావరణ దినోత్సవాల సందర్భంగా మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో 5 మొక్కలు నాటడం జరిగింది. ప్రతి కార్యకర్త నాయకుడు అయిదు మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమ మండల కన్వీనర్ రెడ్డవేని రాజు, కో కన్వీనర్ గుగ్గిళ్ళ చిన్న, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, గుండెకర్ల లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షులు సురువు వెంకట్, నాయకులు చంద్రగిరి ప్రశాంత్,నర్సింగోజు శంకర్, గంట మహేష్, ఎరుగోక్కుల రమేష్, తిప్పర వేణి రాజు, కొలనూరి సంజీవరెడ్డి, రెడ్డవేని శ్రీనివాస్, చేర్ల దేవరాజు, చింతకుంట నరసయ్య, ఎర్రం లక్ష్మీ నర్సు, పోచంపల్లి భాను బొల్లు తిరుపతి, సోలంకి అరవింద్, బియ్యాల మధురావు, పెరంగాని మల్లేశం, కంసాని రాము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కమిషన్ దృష్టికి రైతుల సమస్యలు..

### త్వరలో రైతు భరోసా : కోదండ రెడ్డి



**అక్కన్నపేట, జూన్ 7 :** రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ దృష్టికి చాలా రైతు సమస్యలు వస్తున్నాయని.. కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, సమస్యలపై అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను సీఎం రేవంత్‌రెడ్డి సహా కేబినెట్ ముందు పెడుతున్నామని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతు మహోత్సవం రెండో రోజు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.త్వరలోనే 4 ఎకరాలపై ఉన్న రైతులందరికి రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమవు తాయన్నారు. కమిషన్ ఆదర్శ రైతు వ్యవస్థ, చెరువులు, కుంటల పునరుద్ధరణ, రైతులకు మట్టి నమూనా పరీక్ష పరికరాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల పంపిణీ, పండే పంటలకు అనుగుణంగా కొత్త మార్కెట్లు ఏర్పాటు, ఆధునీకరణ మార్కెట్ల వ్యవస్థ, కౌలు రైతుల విషయంలో నిర్దిష్టమైన ప్రణాళికలు, విత్తన చట్టం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేలా సిఫారసులు చేసి ప్రభుత్వం ముందు పెట్టామని.. కేబినెట్ ఆమోదం తరువాత అవి అమలు కానున్నాయన్నారు. ములుగు జిల్లాలో మల్టీనేషనల్ కంపెనీలు రైతులను మోసం చేశాయనీ, ఈ విషయంలో కమిషన్ విచారణ చేపట్టి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని 2004 నుంచి కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతే పెద్ద శాస్త్రవేత్త, దశాబ్దాల కాలంగా ఎవుసం చేస్తూ, ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగం, వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా అభివృద్ధి అవుతున్నాడని కోదండరెడ్డి వివరించారు.సంప్రదాయ పంటల్లో పసుపు ఒక పంటనీ, ఈ పసుపు ద్వారా కరోనా సమయంలో ఎందరో బతికి బయటపడ్డారన్నారు. ఈ విషయాన్ని స్వయంగా దేశ ప్రధాని మోడీ వెల్లడించారని గుర్తు చేశారు. ఎవుసంలో పెట్టుబడి తగ్గి ఆదాయం పెరిగే పంటలవైపు మళ్లాలని రైతులకు సూచించారు. పంట చేన్ల వద్ద కోతుల బెడద నివారించేందుకు నాబార్డు సహకరంతో సోలార్ ఫెన్సింగ్ వేసుకునేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు.అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, కమిషన్ సభ్యులు కేవీన్ రెడ్డి, భవానిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

### సునీల్ నారంగ్




**హైదరాబాద్-జూన్ 07 :** తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్ నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ఫిలిం చాంబర్‌లో శనివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులోనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మరోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్ ఎన్నికవగా.. ఉపాధ్యక్షులుగా రవీంద్ర గోపాల్, కే ఉదయ్ కుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీఎల్ కార్యదర్శిగా శ్రీధర్ , జాయింట్ సెక్రటరీగా జే చంద్ర శేఖర్ రావు ఎంపికయ్యారు. బీ సత్యన్నారాయణ గౌడ్□ను ట్రెజరర్ ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా 14 మంది నియామకమయ్యారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ సినిమాను ఆపే దమ్ము ఎవరికీ లేదన్నారు. పవన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ మెచ్చుకున్నారని.. ఫిల్మ్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో తాను లేనన్నారు. థియేటర్లలో బంద్ వార్త తాను విని ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. సినీ సమస్యలపై ఒక కమిటీ వేశామని, కమిటీ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు.ఇండస్ట్రీలో ఆ నలుగురు అనేది ఇప్పుడు లేదని.. అది పదేళ్ల కిందటే ఉండేదని.. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు చాలా మంది యాక్టివ్□గా ఉన్నారన్నారు. ఏడాదికి 50-60 సినిమాలు రావాలని కోరుకుంటామని.. 150 కోట్ల జనాభాలో మనకు గట్టిగా 30-40 మంది నటులు లేరన్నారు. ఉన్న నటులకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతామని ప్రశ్నించారు. నటుల రెమ్యునరేషన్ గురించి మాట్లాడే హక్కు మాకు లేదన్నారు. నటీనటులు ఎక్కువ సినిమాలు చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఏ వ్యాపారమైనా డిమాండ్, సప్లయ్‌పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఫిల్మ్ చాంబర్ కార్యదర్శి శ్రీధర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము సింగిల్ స్క్రీన్లలో పర్సంటేజ్ విధానం కోసం 2016 నుంచి పోరాడుతున్నామన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లను కాపాడుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని.. తాము మాత్రం థియేటర్లు బంద్ అని చెప్పలేదన్నారు. పవన్ కల్యాణ్ మూవీ కోసం థియేటర్స్ అన్ని ఖాళీగా ఉంచినట్లు చెప్పారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కేవలం మూడు సినిమాలే హిట్ అయ్యాయని.. ఇలా ఉంటే తమ పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. హీరోలు రెండు సంవత్సరాలకో మూవీ చేస్తే సినిమా చేస్తుంటే థియేటర్స్ ఎలా నడుస్తాయన్న ఆయన.. హీరోలు ఎక్కువ సినిమాలు చేయాలన్నారు.

# మేడిగడ్డ బరాజ్‌లో ఆరుగురు గల్లంతు

- ఈతకు వెళ్లిన సమయంలో ఘటన
- కొనసాగుతున్న గాలింపు చర్యలు
- అంబట్‌పల్లి, కొర్లకుంటలో విషాదఛాయలు

**మహదేవపూర్, జూన్ 7:** ఈతకు వెళ్లి ఆరుగురు యువకులు గల్లంతైన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధి అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్‌వద్ద జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. శనివారం 8మంది స్నేహితులు మేడిగడ్డ బరాజ్‌లోకి ఈతకు వెళ్లారు. వారిలో ఆరుగురు గల్లంతు కాగా, ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. అంబట్‌పల్లికి చెందిన పత్తి మధుసూదన్ (18), పట్టి శివమనోజ్ (15), తొగరి రక్షిత్ (13), కర్నాల సాగర్ (16), మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన పండు (18), రాహుల్ (19) మేడిగడ్డ బరాజ్‌లోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. వారితోపాటు వెళ్లిన పట్టి శివమణి, పట్టి వెంకటస్వామి సురక్షితంగా బయటపడ్డారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై పవన్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని గాలింపుచర్యలు చేపడుతున్నారు. కాటా రం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్ సహాయక చర్యలపై ఆరా తీశారు. సింగరేణి రెస్క్యూ టీం గాలింపు చర్యలు చేపడుతున్నది. గల్లంతైన వారి కోసం కుటుంబీకులు కన్నీరు ము న్నీరయ్యారు.







## ముగ్గురికి మంత్రి పదవులు ఆదివారమే ముహూర్తం !



హైదరాబాద్-జూన్ 07 : ఆరు నెలలు సాధన చేసి మూలనున్న ముసలమ్మను కొట్టారని సామెత. కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర పాటు కసరత్తు చేసి.. సీఎం రేవంత్ రెడ్డిని పదుల సార్లు ఢిల్లీ పిలిపించుకుని కసరత్తు చేసి చివరికి మూడు మంత్రి పదవుల్ని భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు హైకమాండ్ నుంచి సమాచారం రావడంతో ఆదివారం ప్రమాణ స్వీకారం చేయిస్తారని కాంగ్రెస్ లోని అత్యు న్నత వర్గాలకు సమాచారం అందింది. రాజ్ భవన్ కు తెలియచేసి మంత్రుల ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు చేయాలని కోరినట్లుగా చెబుతున్నారు. ఆ ముగ్గురు మంత్రులు ఎవరు అన్నదానిపై స్పష్టత లేదు. రెడ్డి సామాజికవర్గంలో పోటీ తీవ్రంగా ఉండటంతో వారిలో ఎవరికీ అవకాశం కల్పించడం లేదని చెబుతున్నారు. బీసీ, ఎస్సీ వర్గాల వారికి అవకాశం కల్పిస్తారని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ మంత్రివర్గంలో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, గ్రేటర్ పరిధిలో మంత్రులు లేరు. కనీసం ఉమ్మడి జిల్లాకు ఓ మంత్రి పదవి కేటాయించకపోతే సమీకరణాలు సరిగ్గా ఉన్నట్లు కాదు. అందుకే.. ఇప్పుడు నిజామాబాద్, ఆదిలాబాద్, గ్రేటర్ నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించే చాన్స్ ఉంది. మూడు మంత్రి పదవుల్నిఖాళీగా ఉంచడం వల్ల భారీగా ఆశలు పెట్టుకున్న వారు తర్వాత అయినా అణిగిమణిగి ఉండేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. పార్టీ పదవుల్ని.. నామినేటెడ్ పోస్టుల్ని సోమవారం తర్వాత ప్రకటించే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణ అంశంపై రాజ్ భవన్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.


## 12 మంది పాక్ సైనికులు హతం



హైదరాబాద్-జూన్ 07 : 12 మంది పాకిస్థాన్ సైనికులను మట్టుబెట్టినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. నుష్కి, కలాత్, మస్తుంగ్, క్వెట్టాలో జరిపిన దాడుల్లో వీరు మరణించారని, పలువురికి గాయాలయ్యాయని పేర్కొంది. నుష్కిలో పాక్ ఆర్మీ వెహికల్పై రిమోట్ కంట్రోల్డ్ IED అటాక్‌లో 9మంది, కలాత్లోని మాంగోచర్లో జరిపిన దాడిలో ముగ్గురు చనిపోయినట్లు పేర్కొంది.

## 3 రోజులుగా సెర్చ్ ఆపరేషన్..

### మరో ఇద్దరు మావోయిస్టుల హతం



హైదరాబాద్-జూన్ 07 : ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కులో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. గత 3 రోజులుగా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా ఇదే ఏరియాలో గురువారం మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత తెంటు లక్ష్మీనరసింహ అలియాస్ గౌతమ్, నిన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అడెల్లు అలియాస్ భాస్కర్ హతమయ్యా రు.

## టీడీపీకి సుగవాసి సుబ్రమణ్యం రాజీనామా

హైదరాబాద్-జూన్ 07 : రాయచోటిలో టీడీపీకి షాక్ తగిలింది. సుగవాసి బాలసుబ్రమణ్యం టీడీపీకి రాజీనామా చేస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు లేఖ రాశారు. ప్రజల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు, మనోభావాలు గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్న ట్లు పేర్కొన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గానికి టీడీపీ తరపున పోటీ చేసిన ఆయన ఓడిన సంగతి తెలిసిందే.

## ఆసుపత్రిలో చేరిన అధినేత్రి సోనియా గాంధీ

### ఆందోళనలో అభిమానులు



హైదరాబాద్-జూన్ 07 : కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ అస్వస్థకు గురి అయ్యారు. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ సిమ్లాలో ని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. మూడు రోజుల క్రితమే ఆమె ఆసుపత్రిలో చేరగా ఇవాళ వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఆమె ఆరోగ్య పరిస్థితి పై ఇంకా ప్రకటన చేయలేదు. అనారోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బనకచర్ల వల్ల ఎలాంటి నష్టమో రేవంత్ నివేదిక ఇవ్వాలి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్-జూన్ 07 : బనకచర్ల విషయంలో ఇంకా కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండురోజుల కిందట ఏపీ ప్రతిపాదనలు కేంద్రానికి చేరాయని వాటిని ఇంకా పరిశీలించలేదన్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమో కేంద్రానికి.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివేదిక సమర్పించాలని సూచించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన బనకచర్ల ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న రాజకీయంపై భిన్నంగా స్పందించారు. బనకచర్ల వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం జరుగుతుం దన్న విషయంపై స్పష్టత ఇవ్వకుండానే ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలను బీఆర్ఎస్ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ కూడా రాజకీయాల కోసం బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాల్సి వస్తోంది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతించవద్దని అంటున్నారు. అయితే ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు ఉంటే.. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగితే ఖచ్చితంగా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. అడ్డుకుం టుంది. కానీ సముద్రంలోకి పోయే నీరును తరలించుకోవడం వల్ల.. తెలంగాణకు ఎలా నష్టం జరుగుతుందో ఎవరూ వివరించలేక పోతున్నారు. దిగువ రాష్ట్రం జల దోపిడీ చేస్తోందన్న విమర్శలు చేసి రాజకీయం చేయడం కామన్ గా మారుతోంది. ప్రజలను రెచ్చగొట్ట డమే రాజకీయం అన్నట్లుగా సాగుతోంది. ఇప్పుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. తెలంగాణకు ఎలా నష్టమో.. కేంద్రానికి వివరిస్తే తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు కిషన్ రెడ్డి రెడీగా ఉంటారు. మరి బీఆర్ఎస్ అయినా.. రేవంత్ ప్రభుత్వం అయినా బనకచర్ల వల్ల తెలంగాణకు ఎలా నష్టమో వివరించగలరా?

# 19న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన

- మంత్రి కందుల దుర్గేశ్...
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన
- ఈ ప్రాజెక్టుతో గోదావరి పర్యాటక ప్రాంతాల్లో కొత్త సొబగులు
- పవిత్ర గోదావరి పుష్కరాల్లోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయన్న మంత్రి దుర్గేశ్



హైదరాబాద్-జూన్ 07 : ఈ నెల 19న రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అఖండ గోదావరి ప్రాజెక్టుతో రాజమహేంద్రవరానికి, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని పర్యాటక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తయితే హేవలాక్ వంతెన, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం సరికొత్తగా దర్శనమిస్తాయన్నారు. చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా ఈ ప్రాజెక్టుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులకు మెరుగైన వసతుల కల్పన ఇందులో భాగమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన ప్రతిష్ఠాత్మక అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుగా రూపుదిద్దుకోనుంది. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరైన రూ. 97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు జరగనున్నాయని మంత్రి వెల్లడించారు. పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ఈ ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటనలో బిగ్ షాట్స్ అవుట్



హైదరాబాద్-జూన్ 07 : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 ట్రోఫీని గెలుచుకున్న సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన.. మలుపులు తిరుగుతోంది. ఇందులో- రోజురోజుకూ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ఈ ఘటనలో 11 మంది దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన లో సీనియర్ ఐపీఎస్ అధికారులతో పలు పలువురు పోలీసు అధికారులపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే వేటు వేసింది. బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ బీ దయానంద, అదనపు కమిషనర్ వికాస్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ శేఖర్ తక్కణ్ణవర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ బాలకృష్ణ, కబ్బన్ పార్క్ ఇన్ స్పెక్టర్ గిరీష్ ను సస్పెండ్ చేసింది. తొక్కిసలాటపై సమగ్ర విచారణ చేపట్టడానికి న్యాయమూర్తి జస్టిస్ మైఖెల్ డీ కున్హ సారథ్యంలో ప్రత్యేకంగా కమిషన్ ను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇదే ఘటనలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మార్కెటింగ్ నిఖిల్ సొసాలె అరెస్ట్ అయ్యారు. మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు తాజాగా కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ లో ఇద్దరు బిగ్ షాట్స్ అవుట్ అయ్యారు. తమ పదవులకు రాజీనామాలు చేశారు. క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శంకర్, కోశాధికారి జైరామ్ తమ పదవుల నుంచి తప్పుకొన్నారు. క్రికెట్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీకి రాజీనామా పత్రాలను పంపించారు. బెంగళూరు తొక్కిసలాట ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలను చేశామని అందులో పొందుపరిచారు. వెంటనే వాటిని ఆమోదించాలని కోరారు. ఎం చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట సంభవించడంలో క్రికెట్ అసోసియేషన్ పాత్ర లేనప్పటికీ- ఆ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తోన్నామని పేర్కొన్నారు. మరోవంక ఈ దుర్ఘటనను కర్ణాటక హైకోర్టు తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. సుమోటోగా ఈ కేసును స్వీకరించింది. 11 మంది దుర్మరణానికి దారి తీసిన ఈ ఘటనలో వైఫల్యం ఎవరిదనే విషయంపై హైకోర్టు విచారణ జరుపుతోంది. ఇలాంటి సందర్భాల్లో ఎలా వ్యవహరించాలనే విషయంపై మార్గదర్శకాల రూప కల్పన వంటి అంశాలు విచారణకు వస్తోన్నాయి.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ‘రిగ్గింగ్’ అన్న రాహుల్..

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఆర్టికల్‌లో తెలుస్తుం దన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభమ వుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

## బీజాపూర్ నేషనల్ పార్కులో మరో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటిపేజీ తరువాయి)



మావోయిస్టులు మరణి ంచారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌం టర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ. 25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ. 40 లక్ష రివార్డు ఉన్నది.

## రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం..

(మొదటిపేజీ తరువాయి)

తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొ స్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ. 10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ. 20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ. 3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ. 17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ. 38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ. 40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం.’ అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

## సోనియాగాంధీకి అస్వస్థత..

(మొదటిపేజీ తరువాయి)


నిర్ధారించారు. సోనియా గాంధీ ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందని.. ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని వివరించారు. ఇక సోనియా ఆసుపత్రిలో చేరడంతో.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కుటుంబ సభ్యులు దగ్గరుండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతానికి ఆమెను ఢిల్లీకి లేదా ఇతర ప్రముఖ హాస్పిటల్స్‌కు తరలించే అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు. ఈ క్రమంలోనే ఆమె త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.

## రేపే రేవంత్ మంత్రివర్గ విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)



తెలుస్తోంది. నల్గొండ జిల్లాకు చెందిన రేవంత్ సన్నిహిత నేత అద్దంకి దయాకర్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు రేసులో ఉండగా.. ఇప్పుడు దయాకర్ పేరు తెర మీదకు వచ్చింది. దీంతో, ఈ ఇద్దరిలో ఎవరికి చివరికి అవకాశం దక్కుతుందనేది కీలకంగా మారుతోంది. కాగా, కాంగ్రెస్ అధినాయకత్వం మాత్రం మంత్రివర్గ విస్తరణ ద్వారా కొత్త సమస్యలు రాకుండా చూడాలని పార్టీ నేతలకు స్పష్టం చేసింది. త్వరలో ఆషాడ మాసం ప్రారంభం కానుంది. దీంతో, ముందుగా ముగ్గురితో మంత్రివర్గ విస్తరణ ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. దీని ద్వారా వచ్చే స్పందనలకు అనుగుణంగా మిగిలిన బెర్తులు పూర్త చేయాలనేది పార్టీ ఆలోచనగా తెలుస్తోంది. అయితే, పార్టీ నతేలు మాత్రం మంత్రివర్గ విస్తరణ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విస్తరణ పైన ఓపెన్ గా స్పందించేందుకు పార్టీ నేతలు నిరాకరిస్తు న్నారు. ఇక వేళ రేపు విస్తర ణ వాయిదా పడితే ఈ నెల 22వ తేదీలోగా మాత్రం మంత్రివర్గ ప్రక్షాళనతో పాటుగా టీపీసీసీ కార్యవర్గం సైతం అధికారికంగా ఖరారు కానుందని సమాచారం.





# స్వేచ్ఛగా బతకడమే సక్సెస్



ఏ విషయంలో అయినా నా మనసుకు నచ్చిందే చేశాను. ఓ అభిమాని నా కోసం గుడి కట్టారని తెలిసి ఆశ్చర్యపోయా. నా మీద ఇంత ప్రేమ చూపిస్తున్నారా? అనుకున్నా. అతను తన ప్రేమను చూపించే తీరు మంచిదే అనిపించినా.. గుళ్లు కట్టి పూజలు చేసే పద్ధతిని మాత్రం ఎంకరేజ్ చేయను.ఆరోగ్యపరమైన సమస్యల రీత్యా కొంతకాలం వర్క్ నుంచి బ్రేక్ తీసుకున్నా. యాక్టింగ్‌ను ఎంతో మిస్ అయ్యా. నటన మర్చిపోయానేమో అనిపించింది. 'రక్త్ బ్రహ్మాండ్: ద బ్లడీ కింగ్‌డమ్' షూట్‌లోకి అడుగుపెట్టిన తొలిరోజు అంత సులువుగా అనిపించలేదు. ఒకసారి యాక్టింగ్‌లోకి దిగితే జీవితాంతం అది మనలో భాగం అవుతుందని అప్పుడు అర్థమైంది.జీవితంలో కొన్ని మంచిరోజులు, కొన్ని చెడ్డరోజులు ఉంటాయి. ఒకానొక స్టేజిలో లైఫ్‌లో ముందుకెళ్లలేనేమో అనిపించింది. వెనక్కి తిరిగి చూస్తే ఇంతదాకా వచ్చానా అనిపిస్తుంది. నటిగా నిలదొక్కుకోవడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరాటపడేదాన్ని. ఈ క్రమంలో తొలినాళ్లలో కొన్ని నచ్చని కథలని కూడా ఎంచుకున్నా. ప్రస్తుతం కథల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నా.విజయం కన్నా ఓటమి వల్లే ఎక్కువ విషయాలు నేర్చుకోవచ్చు. నా సినిమా తొలిసారి ఫ్లాప్ అయినప్పుడు కుమిలిపోయా. నేనొక ఫెయిల్యూర్‌ని అనుకున్నా. ఇన్నాళ్ల అనుభవంతో సక్సెస్ అంటే నా దృష్టిలో నిర్వచనం మారింది. స్వేచ్ఛగా జీవించడమే విజయం అని అర్థమైంది. ప్రస్తుతం నేను సక్సెస్‌లో లేనని చాలామంది అనుకుంటారు. కానీ, గతంతో పోలిస్తే ఇప్పుడే విజయవంతంగా రాణిస్తున్నా.'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'తో నిర్మాతగా కొత్త ప్రయాణం ప్రారంభించా. కొత్త కథలు చెప్పాలి. కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్నది 'ట్రాలాలా' ముఖ్య ఉద్దేశం. నటిగా స్టార్‌డమ్ వచ్చినా.. చిత్ర పరిశ్రమ కోసం ఏదో చేయాలనే ఆలోచన ఎప్పుడూ ఉండేది. అందుకే కాస్త విరామం తీసుకుని నిర్మాతగా మారాలని ఫిక్స్ అయ్యా.కెరీర్ ఆరంభంలోనే చాలా సక్సెస్‌లు చూశా. నేను నటించిన సినిమాలు వరుస విజయాలు అందుకున్నాయి. దాంతో అందరూ నన్ను 'గోల్డెన్ లెగ్ ఆఫ్ తెలుగు సినిమా' అని పిలిచేవారు. పోటీలో భాగమైపోయా. అభిమానుల వల్లే ఈ స్థాయికి వచ్చాను. అందుకే వాళ్లు ఎప్పుడైనా ఫొటోల కోసం అడిగితే నో చెప్పను. నాకిష్టమైన పనులతో కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నా.

# మనసుని తాకే మై లవ్..

ప్రతిష్టాత్మక మెగా సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో తెరకెక్కిన మ్యూజికల్ లవ్ ఆల్బమ్ 'మై లవ్'. కిశోర్ తేజా, సాత్విక జంటగా నటించిన ఈ సాంగ్‌ని ఎస్.కె.టి. ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై వాకాడ అప్పారావు నిర్మించారు. ప్రతిష్టాత్మక మెగా సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో తెరకెక్కిన మ్యూజికల్ లవ్ ఆల్బమ్ 'మై లవ్'. కిశోర్ తేజా, సాత్విక జంటగా నటించిన ఈ సాంగ్‌ని ఎస్.కె.టి. ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై వాకాడ అప్పా రావు నిర్మించారు. సురేష్ బని శెట్టి రాసిన ఈ పాటను, క్రాంతి ఆచార్య స్వరపరచగా, కపిల్ కపిలన్ ఆలపించారు.మ్యూజికల్ లవర్స్‌ని మెస్మరైజ్ చేసేలా ఈ పాట ఉంటుందని, యువజంట కిశోర్ తేజా, సాత్విక స్క్రీన్ కెమిస్ట్రీ లవ్లీగా ఉంటుందని, రామ్‌రెడ్డి పన్నాలా అద్భుతమైన కాన్సెప్ట్‌తో హార్ట్ టచ్చింగ్‌గా ఈ పాటను మలిచారని శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకర్స్ తెలిపారు.



# 'ఓజి' కోసం గంభీర ముగించేశాడు..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఓజి కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను సుజిత్ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ మూవీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అప్డేట్ వచ్చినా అభిమానులు ఖచ్చితంగా ఫాలో అవుతున్నారు.తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి పవన్ కళ్యాణ్ తన పాత్ర కోసం షూటింగ్ ముగించినట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాలో 'గంభీర' అనే పాత్రలో పవన్ కనిపించనున్నాడు. ఇక గంభీర ముగించాడని ఓజి మేకర్స్ తెలపడంతో ఈ సినిమాను వీలైనంత త్వరగా ముగించేయడం ఖాయమని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

## తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

# అధ్యక్షుడిగా సునీల్ నారంగ్



తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కొత్త పాలక మండలిని ప్రకటించారు.తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కొత్త పాలక మండలిని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రవీంద్ర గోపాల, ఉదయ్‌కుమార్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీధర్ విఎల్, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్ రావు, కోశాధికారిగా సత్యనారాయణ గౌడ్ ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌ను ఎంపిక చేశారు.ఛాంబర్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని, బాధ్యతాయుతంగా పనిచేసి పరిశ్రమ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని సునీల్ నారంగ్ చెప్పారు. తెలుగు సినీరంగంలో ఓల్డెస్ట్ ఛాంబర్ ఇదేనని, ఇప్పుడు 80వ జనరల్ బాడీ మీటింగ్ జరిపామని కార్యదర్శి శ్రీధర్ విఎల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెమినీ కిరణ్, సురేష్‌బాబు, కె.ఎల్.దామోదరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ ఐదు నెలల్లో మూడే హిట్స్..కార్యదర్శిగా ఎన్నికైనా శ్రీధర్ వి.ఎల్. మాట్లాడుతూ '2016 నుంచి పర్సంటేజీ సిస్టమ్ గురించి చాలా మీటింగ్స్ జరిగాయి. ప్రస్తుతం సింగిల్ స్క్రీన్స్ బంద్ అయిపోతున్నాయి. వాటిని రక్షించుకోవాలి. ఇక థియేటర్ల బంద్ గురించి మేమెప్పుడూ మాట్లాడలేదు. పర్సంటేజీ సిస్టమ్ అమలు చేయాలని ఫిల్మ్ ఛాంబర్‌ను కోరాం. మేము థియేటర్స్ బంద్ చేస్తున్నామని ఎవరికీ లెటర్లు కూడా ఇవ్వలేదు. ఇద్దరు దర్శకులు, ఇద్దరు నిర్మాతలు ఈ విషయంలో ఇష్యూ చేశారు. వారి పేర్లు భవిష్యత్తులో వెల్లడిస్తా. వాస్తవానికి పవన్‌కల్యాణ్ సినిమా వస్తున్నదని తెలిసి థియేటర్లని ఖాళీగా పెట్టుకున్నాం. ఈ నెల మొత్తం పోయింది.జనవరి నుంచి ఇప్పటివరకు సంక్రాంతికి వస్తున్నాం, మ్యాడ్ స్వేర్, కోర్ట్ ఈ మూడు చిత్రాలే హిట్ అయ్యాయి. ఈ మూడు సినిమాల మీదనే రెంట్ వర్కవుట్ అయింది. పరిస్థితి ఇలా ఉంటే.. అనవసరంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లను బ్లేమ్ చేస్తున్నారు. ఈ రోజు హీరోలు రెండేళ్లకో సినిమా చేస్తున్నారు. రెమ్యునరేషన్స్ అమాంతం పెంచుతున్నారు. మొన్న ఓ డిజాస్టర్ సినిమా హీరోకు 13కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చారు. ఆ సినిమాకు వరల్డ్‌వైడ్ 2,3 కోట్ల షేర్ కూడా రాలేదు. ఇక నుంచైనా పెద్ద హీరోలు సంవత్సరానికి రెండు సినిమాలు చేయాలని కోరుతున్నా' అన్నారు.

# కమల్ తో ది బెస్ట్, ది వరస్ట్ ఇచ్చిన దిగ్గజ దర్శకులు!



యూనివర్సల్ హీరో కమల్ హాసన్ కెరీర్లో చేసిన సినిమాల్లో ఒక లైఫ్ కనిపిస్తుంది. ఎన్నో ఏళ్ళ కితమే ఇప్పుడు జెనరేషన్ కి తగ్గట్టు సినిమాలు చేసేసిన కమల్ హాసన్ ట్రావెల్ లో కొందరు దర్శకులు వారితో చేసిన సినిమాలు అయితే ఇప్పటికీ క్లాసిక్ గా నిలిచిపోయాయి. అయితే అదే క్లాసిక్ సినిమాలతో ది బెస్ట్ వర్క్ అందించిన దర్శకులు మళ్ళీ అదే కమల్ హాసన్ తో వరస్ట్ వర్క్ అందించడం అనేది ఒకింత బాధాకరం.మరి ఆ దర్శకులు ఎవరో కాదు తమిళ సినిమా దగ్గర దర్శకులు శంకర్ అలాగే మణిరత్నంలు. శంకర్ తో చేసిన "భారతీయుడు" సినిమా ఒక సంచలనం. అందులో తన నటన గాని శంకర్ టేకింగ్ ఆ పాటలు ఒక అద్భుతం. అలాంటి సినిమా చేసిన వీరు మళ్ళీ ఎన్నో ఏళ్ళు తర్వాత కలిసి "భారతీయుడు 2" తో ఊహించని విధంగా డిజప్పాయింట్ చేశారు.ఇక మణిరత్నంతో అయితే అంతకు మించిన క్లాసిక్ "నాయకుడు" చేయగా అది కూడా ఒక అద్భుతం. అందులోని సోల్ కి ఇపుడు తరం చూసినా ఫ్యాన్స్ అవుతారు. అలాంటి కాంబినేషన్ లో వచ్చిన "థగ్ లైఫ్" మినిమమ్ మార్కులు కూడా ఆడియెన్స్ నుంచి సొంతం చేసుకోలేకపోయింది. ఇలా ఇద్దరు దిగ్గజ దర్శకులతో కమల్ కెరీర్ లో అంతే ది బెస్ట్ వర్క్స్ తో పాటుగా అంతే వరస్ట్ వర్క్స్ వచ్చాయని చెప్పక తప్పదు.కాగా ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ పాత్రలో నటిస్తుండగా థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను డివివి దానయ్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# 'ది రాజా సాబ్' టీజర్ కోసం సాలిడ్ ప్లాన్ నిజమేనా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మాళవిక మోహనన్ అలాగే నిధి అగర్వాల్ లు హీరోయిన్స్ గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "ది రాజా సాబ్" కోసం అభిమానులు చాలా ఎగ్జైటెడ్ గా ఇపుడు ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా నుంచి మేకర్స్ ఆల్రెడీ అవైటెడ్ టీజర్ ని లాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ జూన్ 16న గ్రాండ్ గా టీజర్ ని లాంచ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేశారు.అయితే ఈ టీజర్ పై మరో సాలిడ్ టాక్ వినిపిస్తుంది. దీనితో బహుశా టీజర్ ని మేకర్స్ నేరుగా థియేటర్స్ లో లాంచ్ చేయాలని చూస్తున్నారట. ఇన్ని రోజులు సరైన అప్డేట్స్ లేవు మేకర్స్ యాక్టీవ్ గా లేరు అనే కంప్లైంట్స్ ఫ్యాన్స్ లో ఎక్కువ అయ్యాయి. అందుకే ఇక ఫ్యాన్స్ ని డిజప్పాయింట్ చేయకుండా ఉండేలా టీజర్ నుంచే వారి బిగ్ స్క్రీన్స్ ట్రీట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారో ఏమో కానీ ఈ కొత్త రూమర్ వినిపిస్తుంది. మరి ఇది ఎంతవరకు నిజం అనేది వేచి చూడాలి.




## హరిహర వీరమల్లు వివాదంతో కొంప మునిగింది!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ మూవీ హరిహర వీరమల్లు జూన్ నెలలో రిలీజ్ అవుతుందని ప్రకటించడంతో ఈ చిత్రంపై డిస్ట్రిబ్యూటర్లు భారీ నమ్మకాలు పెట్టుకున్నారు. ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు ఈ సినిమాతో భారీ లాభాలు వస్తాయని ఆశించారు.కానీ అందరీ ఆశలపై నీళ్లు జల్లుతూ ఈ మూవీ మేకర్స్ రిలీజ్ డేట్‌ను వాయిదా వేశారు. అయితే దీనిపై పలువురు డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు, సినీ రంగానికి చెందిని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ శ్రీధర్ కూడా ఈ చిత్ర వివాదంపై కామెంట్స్ చేశారు.బంద్ అనే ఇష్యూ క్రియేట్ చేసింది ఇద్దరు ప్రొడ్యూసర్స్ ఇద్దరు డైరెక్టర్స్ మాత్రమే అని.. హరిహర వీరమల్లు సినిమా ఉందని ప్రతీ థియేటర్ కాలి పెట్టుకున్నాం.. ఇప్పుడు ఈ నెల అంతా పోయిందని.. ఈ ఏడాదిలో సంక్రాంతికి వస్తున్నాం.. కోర్ట్.. మ్యాడ్ స్క్వేర్ చిత్రాలు మాత్రమే హిట్లుగా నిలిచాయని ఆయన అన్నారు.హీరోలకు స్టార్‌డమ్ వచ్చిందే సింగిల్ స్క్రీన్స్ వల్ల అని.. ఇప్పుడు ఈ సింగిల్ స్క్రీన్స్‌ను వారు పట్టించుకోవడం లేదని ఆయన మండి పడ్డారు. ఏదేమైనా సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు వీరమల్లు సినిమా రిలీజ్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నట్లు ఈ తాజా కామెంట్స్ రుజువు చేస్తున్నాయి.

